# 2

# పాత నిబంధనలో వాద్య సంగీతము

పాటతో దేవునిని ఆరాధించు లేఖనముల ఉదాహరణలు పాత నిబంధన గ్రంథము నందంతటను కనిపించును, అత్యంత తరచుగా కీర్తనల గ్రంథములో కనిపించును. సంగీతము విభిన్నమైన ఇతర భాగములలో కూడ కనిపించును. ధర్మశాస్త్రము క్రింద మరియు అంతకు ముందు దేవునిని ఆరాధించిన వ్యక్తులు ఉపయోగించిన సంగీతమును గూర్చి మరియు ఎట్లు దేవుడు వారి యొక్క ఆరాధనను చూచెనో అనువాటిని గూర్చి మనము ఆలోచించు చుండగా, నేడు క్రైస్తవుల నుండి దేవుడు దేనిని ఆశించుచున్నాడో అనుదానిని గూర్చి మనము కొంత అవగాహనను సంపాదింతుము.

## పంచకాండములు

పంచకాండములలో సంగీతము లేదా వాద్యములను గూర్చిన ప్రస్తావన కొద్దిదైయున్నవి. యూబాలు, కయీను వంశక్రమము సితారాను మరియు పిల్లనగ్రోవిని వాయించు వారందరికి తండ్రియైయున్నాడు (ఆదికాండము 4:21). సంభ్రమముతోను, పాటలతోను, మద్దెలతోను, సితారాతోను పంపించకుండ తప్పించుకొనిన యాకోబును లాబాను గద్దించెను (ఆదికాండము 31:27).

ఎర్ర సముద్రమును విజయవంతముగా దాటిన తరువాత, మోషే మరియు ఇశ్రాయేలీయులు ప్రభువునకు పాటలు పాడిరి (నిర్గమకాండము 15:1–18). దానిని లేఖన భాగము “యెహోవానుగూర్చి యీ కీర్తన పాడిరి” అని వివరించుచున్నది (నిర్గమకాండము 15:1). తరువాత మిర్యాము తంబురను తీసుకొనెను మరియు స్త్రీలు వారును కూడ తంబురలను కలిగియుండిరి. పాటలతో మరియు వాద్యములతోను నడిపించెను (నిర్గమకాండము 15:20, 21). అరణ్యములో ఇశ్రాయేలీయులు “బావిపాట” అని పిలువబడుచున్న పాటను పాడిరి (నిర్గమకాండము 21:17, 18). మరియొక పాట, వృత్తాంతమును వివరించు పాటలు పాడు వారికి చెందిన పాట. ద్వితీయోపదేశకాండము 31:19–22నందు తెలియజేయబడెను. ద్వితీయోపదేశ కాండము యొక్క చివరకు దగ్గరలో, మోషేచే పలుకబడిన మాటలు కీర్తనగా వివరించబడెను (32:1–43). ఇక్కడ వాద్య సంగీత సహకారము ప్రస్తావించబడలేదు.

సాక్ష్యపు గుడారములో ఆరాధన కొరకు ప్రభువు ఆజ్ఞలను ఇచ్చుచున్నప్పుడు, రెండు వెండి బూరలు చేయుటకు, మోషేకు ఆయన ఆజ్ఞ ఇచ్చెను (సంఖ్యాకాండము 10:1, 2). ఈ బూరలు సూచనలిచ్చుటకు ఉపయోగించబడవలెను. రెండును ఊదబడినప్పుడు మొత్తము సమాజము గుడారము యెదుట సమావేశమవవలెను. అహరోను కుమారులు, యాజకులు, బూరలు ఊదవలెను (సంఖ్యాకాండము 10:8), మరియు ఏ సమయమున వారు బూరలు ఊదవలెనో ప్రత్యేకముగా చెప్పబడెను (లేవీయకాండము 23:24; సంఖ్యాకాండము 10:10). శృంగనాదము చేయుటతో సునాద సంవత్సరము ప్రారంభమగును (*shophar*; లేవీయకాండము 25:9, 10). మరి యే ఇతర వాద్య పరికరము సాక్ష్యపు గుడారపు

ఆరాధనకు సంబంధించి ప్రస్తావించబడలేదు. ఉపయోగించు సంగీతమునకు దేవుడు పరిమితులు యేర్పరచెను.

మెసటోమియ మరియు నైలు రెండు లోయలలో, ఇశ్రాయేలీయుల కంటే వాద్యము పురాతనమైయున్నది. ఇశ్రాయేలీయులు వారికి ముందున్న వారికి వలె కొన్ని సంగతులలో మారిపోకుండునట్లు హెచ్చరింపబడినప్పటికి (లేవీయకాండము 18:3; ద్వితీయోపదేశ కాండము 12:30), పాటలు పాడుతూ మరియు నాట్యము చేయుచు పండుగ చేసుకొనుట ఇశ్రాయేలు సంస్కృతిలో భాగమాయెను.

## చరిత్ర పుస్తకములు

పాటలు పాడుటకు సంబంధించిన ఉదాహరణలు చరిత్ర పుస్తకములలో సమృద్ధిగా నున్నవి. సిరియా దేశము పై విజయము తరువాత దెబోరా మరియు బారాకు న్యాయాధిపతులు 5వ అధ్యాయములో విజయ కీర్తనను వ్రాసిరి. యెఫ్తా యుద్ధము నుండి తిరిగి వచ్చినప్పుడు, అతని కుమార్తె అతనిని తంబురతోను మరియు నాట్యముతోను కలిసికొనెను (న్యాయాధిపతులు 11:34). రాజైన సౌలు, సమూయేలుచే అభిషేకించబడిన తరువాత, ఉన్నతమైన స్థలము నుండి స్వరమండలము, తంబుర, సన్నాయి మరియు సితారా వారి ముందు వాయించుచు వచ్చు ప్రవక్తల సమూహమును కలిసికొనెను (1 సమూయేలు 10:5, 10). గొల్యాతుపై దావీదు యొక్క విజయము తరువాత, తంబురలతో పాటలు పాడుచు నాట్యము చేయుచు సౌలును కలిసికొనుటకు స్త్రీలు వచ్చిరి. వారు ఈలాగు గాన ప్రతిగానములు చేసిరి, “సౌలు వేల కొలదియు, దావీదు పదివేల కొలదియు హతము చేసిరనిరి” (1 సమూయేలు 18:6, 7).

దావీదు వాద్యకారుడుగా తెలియబడుచున్నాడు. దురాత్మ యొకటి సౌలు రాజు నొద్దకు వచ్చునప్పుడు, రాజు యొక్క మనస్సు సేదదీరుటకు సౌలు యెదుట సితారా వాయించుటకు (*nagan*) ఎంపిక చేయబడెను (1 సమూయేలు 16:14–23; 18:10; 19:9). దావీదు సౌలును గూర్చి మరియు యోనాతానును గూర్చి విలపించెను మరియు ఇశ్రాయేలీయులకు దనుర్గీత మొకటి బోధించవలెనని ఆజ్ఞాపించెను (2 సమూయేలు 1:17, 18). అదే విధముగా దావీదు తనను తన శత్రువుల నుండి తప్పించినందుకు ప్రభువును కీర్తిస్తూ చేసిన కీర్తన కూడ కలదు (2 సమూయేలు 22:1–51).

తరువాత, దావీదు మరియు ఇశ్రాయేలు ఇంటివారందరు దేవుని మందసమును అబీనాదాబు యొక్క ఇంటి నుండి తీసుకొని వచ్చిరి. వారు నానా విధములైన సితారాలను, స్వరమండలములను తంబురలను మృదంగములను, పెద్ద తాళములను వాయించుచు యెహోవా సన్నిధిని నాట్యమాడిరి (2 సమూయేలు 6:5; 1 దినవృత్తాంతములు 13:7, 8). దావీదు మందసమును ఓబేదెదోము ఇంటి నుండి ఆర్భాటముతోను బాకానాదములతోను తీసుకొని వచ్చెను (2 సమూయేలు 6:14, 15). సొలొమోను దేవాలయమును కట్టుటకు ముందు, సాక్ష్యపు గుడారము యెదుట కీర్తనలు పాడి సేవచేయుట కొరకై దావీదు యాజకులను ఏర్పాటు చేసెను (1 దినవృత్తాంతములు 6:31, 32). సొలొమోను పాట లు 1,005గా లెక్కించబడెను. బబులోను చెర నుండి తిరిగి వచ్చినప్పుడు, దేవాలయము మరియు తిరిగి కట్టిన ప్రాకారములను అంకితము చేయునప్పుడు లేవీయులు స్తుతి కీర్తనలు

మరియు కృతజ్ఞతా కీర్తనలు పాడిరి (ఎజ్రా 3:10; నెహెమ్యా 12:45, 46).

1, 2 దినవృత్తాంతముల యొక్క గ్రంథకర్త 1, 2 రాజుల గ్రంథకర్త కంటే ఎక్కువగా దావీదు యొక్క వాద్య సంగీత పరికరముల ఏర్పాట్లను గూర్చి అత్యంత శ్రద్ధను కనుపరచెను. మోషేచే సాక్ష్యపు గుడారము యొక్క సేవల కొరకై ఆజ్ఞాపించబడినప్పుడు, వెండి బూరలచే సూచనలు చేయుట మినహాయించి, వాద్య సంబంధమైన ఆరాధనను గూర్చి ఎటువంటి ఆజ్ఞలేదు. దినవృత్తాంతముల యొక్క గ్రంథకర్త దావీదును మరియు సేనాధిపతులను ఆసాపు మరియు హేమాను కుమారులను సితారాలు, స్వరమండలములు మరియు తాళములు వాయించుటకు ప్రత్యేకపరచిరని చెప్పెను (1 దినవృత్తాంతములు 25:1–8). యెదూతును కుమారులు కూడ సితారాలతో దేవునికి కృతజ్ఞతాస్తుతులు మరియు స్తుతి చేయుచుండిరి (1 దినవృత్తాంతములు 25:3). స్త్రీ, పురుషులిరువురు కూడ తాళములు, స్వరమండలములు సితారాలతో దేవుని యింటిలో సేవ కొరకై పాల్గొనిరి (1 దినవృత్తాంతములు 25:6). వారు నేర్పుగల మరియు తర్ఫీదు పొందిన వాద్యకారులైయున్నారు. దేవాలయపు ఈ వాద్యకారులు చీటీలచే యిరువది నాలుగు గుంపులుగా వారివారి పని నిమిత్తము విభజింపబడిరి. గుంపుగా వారు కీర్తనలు ఆలపించుటలో ఈ గాయకులు ఒక జట్టుగా అయ్యిరి. ఇది అంతయు కూడ దేవాలయము కట్టబడుటకు ముందు జరిగిన సంగతులను గూర్చి తెలియజేయుచున్నవి. ఈ సంగతులు జరిగినప్పుడు పనుల కొరకైన దావీదు యొక్క దైవీకమైన అధికారమును గూర్చి ఏమియు చెప్పబడలేదు. తదుపరి మనము ఈలాగు గమనించవచ్చు. 2 దినవృత్తాంతములు 29:25 నందు, "యెహోవా తన ప్రవక్తల ద్వారా ఆజ్ఞాపించియుండెను" అని మనము చదువుదుము.

ఆడమ్ క్లార్క్ పద్దెనిమిదవ శతాబ్దము నుండి ఆయన ఉపయోగించిన సుదీర్ఘమైన వ్యాఖ్యానము నందు, 2 దినవృత్తాంతములు 29:25 వచనంనకు సంబంధించిన సిరియాన్ మరియు అరబిక్ ప్రతులు హెబ్రీ ప్రతి కంటే భిన్నముగా చదివితినని నొక్కి చెప్పెను. అతను ఈలాగు వ్రాసెను,

> లేవీయులు యెహోవాను కీర్తించవలెననునది ఆయన ప్రవక్తల యొక్క మరియు యెహోవా యొక్క ఆజ్ఞయైయున్నది లేదా చేతివ్రాతయై యున్నది. అనేక సంగీత వాద్యములు దైవీకమైన సేవలోనికి ప్రవేశపెట్టవలెననునది దావీదు యొక్క క్రమమైయున్నది.

తదుపరి, క్లార్క్ ఒక ప్రశ్నను అడిగెను. ధర్మశాస్త్రముచే వాద్యములు ఉపయోగించుట పేర్కొనబడినప్పటికిని "క్రైస్తవ ఆరాధనలో వీటిని ఉపయోగించవలెననుటకు … దీనిని ఒక ఉదాహరణగా పరిగణించవచ్చునా?"[1]

క్లార్క్ యొక్క విషయము డేవిడ్ లిప్స్‌కాంబ్ మరియు గై ఎన్. ఊడ్స్‌చే తిరిగి చెప్పబడెను.[2] ఈ ప్రతులకు ఎటువంటి ఊహాగానములు లేకుండ చెప్పిరి. అయితే 1 లేదా 2 దినవృత్తాంతముల యొక్క సందర్భములో అబద్ధ ప్రవక్తలు ఉండిరని ప్రవక్తలు తెలియజేయుచున్నారని ఏమియు చెప్పుటలేదు. క్రొత్త నిబంధనలో దావీదు ప్రవక్తగా గుర్తించబడెను. ఆయన తన కీర్తనలు వ్రాయుటలో పరిశుద్ధాత్మచే మాట్లాడెను (అపొస్తలుల కార్యములు 2:30). పౌలు దావీదును ప్రస్తావించెను (రోమీయులకు 4:6) హిబ్రూ, గ్రీకు మరియు లాటిన్ ప్రతులన్నియు దావీదు యొక్క *దైవీకమైన అధికారమును* గూర్చి చెప్పుచున్నవి.

సొలొమోను దేవాలయమును నిర్మించుట పూర్తి చేసిన తరువాత, మందసము దేవాలయములోనికి తేబడుచుండగా గాయకులు బలిపీఠము యొక్క తూర్పు తట్టు తిరిగిరి. అదే విధముగా బూరలతో 120 మంది యాజకులు వుండిరి. గాయకులు, తంబురలు, సితారాలు మరియు పిల్లనగ్రోవిలు కలిగియుండిరి. ఆ గుంపు ప్రభువుకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుటలో మరియు కీర్తించుటలో ఏకముగా కూడుదురు. బూరలతో మరియు తంబురలతో మరియు ఇతర వాద్యపరికరములతో ప్రభువునకు పాట మొదలు పెట్టబడినప్పుడు, ఈలాగు చెప్పబడెను. "యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండును" (2 దినవృత్తాంతములు 5:12, 13). ప్రతివాని విషయంలో దేవుడు సంతోషించవలెను, అప్పుడు "యెహోవా తేజస్సుతో దేవుని మందిరము నిండుకొనెను" (2 దినవృత్తాంతములు 5:13, 14).

అయితే గ్రంథకర్త రాజైన హిజ్కియా చేపట్టిన సంస్కరణలకు సంబంధించిన సమాచారము వ్రాయుటకు వచ్చేంత వరకు మరింత స్థలమును కేటాయించలేదు. హిజ్కియా లేవీయులను యెహోవా మందిరములో తంబుర, సితార మరియు పిల్లనగ్రోవితో ఏర్పాటు చేసెను (2 దినవృత్తాంతములు 29:25). ఈ కార్యము దేవాలయపు ఆవరణములో జరుగును. కేవలము యాజకులు మాత్రమే దేవాలయములోనికి ప్రవేశింతురు. లేవీయులు దావీదు యొక్క వాద్యములతో మరియు యాజకులు బూరలతో నిలుచుండిరి. బలి అర్పించినప్పుడు యెహోవాకు పాటలు పాడుదురు (2 దినవృత్తాంతములు 29:27). సర్వసమాజమంతయు ఆరాధించిరి. ఏర్పాటు చేయబడిన లేవీయులు సంతోషముతో కీర్తించిరి, మరియు ప్రజలు తలలు వంచి ఆరాధించిరి.

1 మరియు 2 దినవృత్తాంతములు వ్రాసిన గ్రంథకర్త వాద్యములను గూర్చి తన యొక్క రచనలలో యెషయా చేసిన సంస్కరణలను గూర్చి ప్రస్తావించుటకు ఎటువంటి స్థలము కేటాయించలేదు. అయితే యెషయా చనిపోయినప్పుడు, యిర్మీయా ఆయనను గూర్చి విలాపవాక్యము పలికెను. పాటలు పాడు పురుషులు మరియు స్త్రీలు అందరు, "నేటివరకు" తమ విలాప వాక్యములలో యోషీయాను గూర్చి మాట్లాడిరి (2 దినవృత్తాంతములు 35:25).

## ప్రవక్తలు

యెషయా పాడుటను గూర్చి ఇరువది మూడు దృష్టాంతములను వ్రాసెను. వాటిలో పదిహేను మానవులను గూర్చిన పాటలు[3] మరియు ఏడు భూమిని, పర్వతములు, ఆకాశము మరియు అటువంటి వాటిని గూర్చిన, పాటలు వున్నవి.[4] మానవునికి సంబంధించి పాటలలో అత్యధికము ఎటువంటి వాద్య సహకారము లేకుండ సంతోషముతో పాటలు పాడుటతో కూడినదైయున్నవి. కేవలము రెండు మాత్రమే వాద్య సహకారమును గూర్చినవైయున్నవి. ఒకదానిలో "వేశ్యల కీర్తన"గా యెషయా ప్రస్తావించెను. వేశ్య తన సితారాను తీసికొని పాటలు పాడుటను గూర్చిన దృశ్యమైయున్నది. ఆయన దేవునిపట్ల తమ యొక్క అవిశ్వాసమును గూర్చిన దృశ్యమును చూపుచుండెను (యెషయా 23:15, 16), రెండవది, పిల్లనగ్రోవి నాదము చేయుచు యెహోవా పర్వతమునకు వెళ్ళునదైయున్నది (యెషయా 30:29). కేవలము ఒక్కటి మాత్రమే పూర్తిగా యెహోవా మందిరములోనిదైయున్నది. రాజైన హిజ్కియా ఈలాగు చెప్పెను, "యెహోవా నన్ను రక్షించువాడు, మన జీవిత దినములన్నియు యెహోవా

మందిరములో తంతివాద్యములు వాయింతుము" (యెషయా 38:20), "యెహోవా మందిరము" దేవాలయమైయున్నది, లేదా పాలస్తీనాను గూర్చి తెలియజేయుచున్నది.

ఇంత పూర్తి సమాచారమునకు భిన్నముగా, యిర్మీయా పాడుటను గూర్చి కేవలము మూడు దృష్టాంతములు మాత్రమే చేసెను (యిర్మీయా 31:7, 12; 51:48). ఒకటి "ఆకాశమును భూమియు వాటిలోని సమస్తము" చేయు "సంతోష కీర్తనయైయున్నది" (యిర్మీయా 51:48).

యెహెజ్కేలు ప్రవచనము, తూరులో పాటలు మరియు సితారాలనాదము ఆగిపోవునని భయపెట్టెను (యెహెజ్కేలు 26:13). అంగలార్పు వచన కీర్తన దానిని గూర్చి ఎత్తిపాడిరి (యెహెజ్కేలు 27:2). యెహెజ్కేలు తన సమకాలీకులచే మంచి స్వరముచే ప్రేమ పాటలు పాడు వ్యక్తిగా మరియు వాద్యములను బాగుగా వాయించు వ్యక్తిగా దృష్టించబడెను (యెహెజ్కేలు 33:32). యెహెజ్కేలు యొక్క దర్శనములోని దేవాలయములో పాటలు పాడు వారుండిరి (యెహెజ్కేలు 40:44). ఆమోసు ఇశ్రాయేలీయులు స్వరమండలములతో పాటలు పాడుటను గూర్చి మాట్లాడెను (*nebel*; ఆమోసు 6:5). పాత నిబంధనలోని వాద్యములు "వాద్య సంగీతములు" అని కూడ పిలువబడెను (*keli-shir*).

హోషేయ సంగీతమును గూర్చి కేవలము ఒకే ఒకసారి ప్రస్తావించెను: ఇశ్రాయేలీయులు, అరణ్యములోనికి కొనిపోబడినప్పటికి, పాటలు తమ బాల్య దినములలో వున్నప్పటి పాటలు పాడిరి ("జవాబు"; RSV), (హోషేయ 2:15 [17]). ఆమోసు, "సీయోనులో నిర్విచారముగా నున్నవారిపై" ఎవరైతే స్వరమండల సంబంధమైన పాటలను వృద్ధిచేసిరో వారితో కలిపి, శాపమును ప్రవచించెను (ఆమోసు 6:1–5). ప్రభువు యొక్క దినములలో దేవాలయము యొక్క పాటలు ప్రలాపములగును అని ఆయన ప్రకటించెను (ఆమోసు (8:3). పాటలు అంగలార్పులుగా మారునని ఆయన భయపెట్టెను (ఆమోసు 8:10) మరియు ప్రభువు యొద్ద నుండి పాటల ధ్వని తొలగనియ్యుడని పిలుపు నిచ్చెను. అనీతిమంతులు మరియు పాపులైన ప్రజలచే తయారు చేయబడిన సితారాల యొక్క స్వరమును యెహోవా వినడని ఆయన చెప్పెను (ఆమోసు 5:23).

హబక్కూకు లోతును స్వరము తెలియజేయునదిగా రూపొందించెను (హబక్కూకు 3:10). జెఫన్యా, నీనెవె యొక్క శిథిలములలో అడవి జంతువులు పాడుచున్నట్టుగా (లేదా గుడ్లగూబల అరుపులు మరియు కప్పల అరుపులు; RSV) వర్ణించెను (జెఫన్యా 2:14). పండుగ దినమున చేయునట్లుగా, ఇశ్రాయేలుపై యెహోవా ఆనందించును అని సీయోను కుమార్తె ఎలుగెత్తి అరచి మరియు ఆనందించి మరియు ప్రకటించుటతో గట్టిగా పాడవలెను (జెఫన్యా 3:14, 17).

## కీర్తనలలో సంగీతము

రచనలలో పాటలు పాడుటకు సంబంధించిన దృష్టాంతములు (పాత నిబంధన గ్రంథములలోని పద్య కావ్యములలో) అక్కడక్కడ చెదరిపోయి వున్నవి. యోబు, విధవరాండ్ర హృదయమును సంతోషపెట్టితినని చెప్పెను (యోబు 29:13). సామెతలు గ్రంథము దుఃఖచిత్తునికి పాటలు వినిపించుటను గూర్చి మాట్లాడుచున్నది (సామెతలు 25:20). నీతిమంతుడు సంతోషగానములు చేయును (సామెతలు 29:6). ప్రసంగి గ్రంథకర్త యొక్క

జీవితము పాటలు పాడు స్త్రీ, పురుషులు సమకూర్చబడెను (ప్రసంగి 2:8).

కీర్తనల యొక్క శీర్షికలు (headings) ఎట్లు కీర్తనలు ఉపయోగించబడెనో తెలుపుచున్నవి. కానీ ఆ కీర్తనలు వ్రాసిన రచయితల యొక్క ఆలోచనలు కావు. అది హెబ్రూ, గ్రీకు మరియు లాటిన్ బైబిల్లలో భిన్నమైయున్నవి. *Selah* అను పదము వాద్యములు ఉపయోగించబడునప్పుడు విరామమును తెలుపుచున్నదనునది కేవలము ఊహాజనితమైయున్నది, ఆ పదము యొక్క అర్థము తెలియదు.

కీర్తనలన్నియు గుంపుగా కూడి ఆరాధన చేయుటను గూర్చి మాట్లాడు చున్నవనునది విస్తృతముగా భావించబడుచున్నప్పటికి, అనేక కీర్తనలు అవి వ్యక్తిగతమైన లేదా సామూహికమైన ఆరాధనను గూర్చి మాట్లాడుచున్నవో తెలుపుటలేదు. బహువచనము ఉపయోగించబడినప్పటికిని గుంపుగా కూడి ఆరాధన చేయుటను గూర్చి తెలుపుచున్నదని అనుకొనవలసిన అవసరత లేదు. ఒక వ్యక్తి కంటే ఎక్కువ మంది హెచ్చరింపబడవలెనని అది తెలుపుచున్నది. దేవాలయములో జరుగు ఆరాధనలో, యాజకులు మరియు లేవీయులు, గాయకులు మరియు వాద్యకారులై యున్నారు. కూడివచ్చిన శ్రోతలు గాయకులు కాదు.

150 కీర్తనలలో, అరవై తొమ్మిది పాడుటను మరియు ఆనందముతో గట్టిగా మాట్లాడుటను గూర్చి తెలుపుచున్నప్పుడు, వాద్యమును గూర్చిన ప్రస్తావనలేదు.[5] వీటి యందు *సాలియన్ మరియు హుమ్నియన్ (psallein and humnein)* అని క్రియలు ఉపయోగించబడెను.

నోరు కీర్తించు సాధనముగా తొమ్మిది సందర్భములలో ప్రస్తావించబడెను.[6] పెదవులు మరియు నాలుక ప్రస్తావించబడెను (కీర్తనలు 71:23, 24; 119:13, 171, 172). "దేశములు" కీర్తించుటను (67:4). "భూరాజ్యములు" (68:32), సర్వలోకము అలంకారరీతిగా కీర్తించునని చెప్పబడెను (66:4).

పదహారు కీర్తనలు వాద్యమును ఉపయోగించుటను గూర్చి పూర్తిగా ప్రస్తావించబడెను.[7] ధర్మశాస్త్రము క్రింద వాద్య సహకారము గల లేవీయుల యొక్క పాటలను ఎవ్వరు ప్రశ్నించలేరు. వాద్యకారులు ఉన్న యూదుల ఊరేగింపులు కలవు (68:24, 25). యాజకులు బూరలు ఊదుదురు మరియు లేవీయులు పాడిరి. బూరలు (150:3), సితారలు (33:2), మరియు పిల్లన గ్రోవులు (137:2; RSV). సాధారణముగా ప్రస్తావించబడిన వాద్యములు 150 కీర్తన మొత్తము వాద్య పరికరములను కలిగియున్నది.

కుమ్మరాన్[8] (Qumran) మరియు యితర సమాజం వారు కీర్తనలను భద్రపరచి, చదువుదురు మరియు తమ సొంత కీర్తనలను రచించుదురు. కుమ్మరాన్‌ల రచనలలో ఒకటి *కృతజ్ఞతా కీర్తనలు.*

యాభై ఎనుబది కీర్తనలలో డెభైఏడుసార్లు పాడుటను గూర్చిన హెబ్రీపదము *shir* ("sing") కనిపించును. అయితే ఇందులో నాలుగు మాత్రము ఒక వాద్యమును ప్రత్యేకించి చెప్పుచున్నవి (33:3; 71:22; 144:9; 147:7).[9] మూడు లేదా నాలుగు పాడుటకు సమాంతరమైన, *zamar* ("sing"; 27:6; 57:7; 108:1, మరియు 87:7 కావచ్చు) క్రియను కలిగియున్నవి.

కొన్ని కీర్తనలు వ్యక్తిగతమైన వ్యక్తీకరణలైయున్న కీర్తనాకారుడు వ్యక్తిగతముగా, రహస్యముగా దేవునిని కీర్తించుచున్నాడు. ఇది గత వంద సంవత్సరముల నుండి ఉన్న చర్చ కాదు. అనేక సంవత్సరముల నుండి ఉన్న ప్రశ్న. వ్యక్తిగతముగా యేమిచేసిరి అనుదానికంటే

సంఘముగా కూడి వచ్చినప్పుడు ఆచరించునది ఏమిటైయున్నదనునది ఆలోచించవలసిన ప్రశ్నయైయున్నది.

కీర్తనలను గూర్చి చెప్పుటచే ఏమైతే సమర్థించుకోవలెనని ప్రయత్నింతురో (వారు స్వతంత్రులుగా అవుటను గూర్చి కావచ్చు లేదా నీతిమంతులుగా తీర్చబడుటను గూర్చి కావచ్చును) వారు ప్రశ్న యొక్క మరియొక భాగమును కూడ చూడవలెను. ప్రభువు యొక్క సంఘ ఆరాధన కొరకైన ఉదాహరణలుగా ప్రస్తావించబడని. ఎన్నో సంగతులు కీర్తనల యొక్క హెచ్చరికలలో చేర్చబడియున్నవి?

- నాట్యము: "నాట్యముతో వారు ఆయన నామమును స్తుతించుదురు గాక" (149:3ఎ; చూడు 30:11; 150:4).
- ధూపము వేయుట (141:2).
- శత్రువులను శపించుట (109:7; 137:9). మన శత్రువులను గూర్చి మనము ప్రార్థించవలెనని యేసు బోధించెను.
- కేకలు వేయుట (47:1; 81:1).
- చప్పట్లు కొట్టుట (47:1).
- బూరలు ఊదుట (81:3).
- ఊరేగుట (42:4; 68:24, 25).
- జంతు బలులు (51:19).
- చేతులెత్తుట (28:2).
- చేతులు కడుగుకొనుట (26:6).
- దేవాలయము తట్టు తిరిగి ఆరాధించుట (5:7; RSV).

ఇక్కడ పేర్కొన్న వాటిలో కొన్నింటిని కొందరు పాటించుచున్నారు. అయితే వాద్యములు వాయించుచు ఆరాధించువారు కానీ (instrumental worshipers) లేదా పాటలు పాడుచు ఆరాధించు ఆరాధకులు (acappella worshipers) గాని సాంప్రదాయ బద్ధముగా పాటించనవసరం లేదు. ఎందుకు కాదు? ఇవి క్రొత్త నిబంధనచే అధికార పూర్వకముగా ఆమోదించబడలేదు గనుక యివన్నియు కూడ ఆరాధన నుండి తీసివేయబడెను. కీర్తనలలో ప్రస్తావించబడినవి క్రొత్త నిబంధన యొక్క అధికార ఆమోదమును పొందలేవు – క్రొత్త నిబంధనలో కీర్తనల నుండి కొన్ని వచనములు చెప్పబడినప్పటికిని, మరియు క్షేమాభివృద్ధి కొరకై మనము తరచుగా కీర్తనలను పేర్కొన్నప్పటికిని క్రైస్తవ స్వాతంత్ర్యము అనగా అర్థము ఏదైతే మనము విధేయత చూపవలెనను కొనుచున్నామో దానిని ఎంపిక చేసుకొని, మిగతా వాటిని విడచిపెట్టుటే క్రైస్తవ స్వాతంత్ర్యమైయున్నదా? లేదు, అది కేవలము భేదములను కలుగజేయును.

పాటలు ప్రభువుతో మాట్లాడుటైయున్నదను ఆలోచనకు ఇచ్చు ప్రాధాన్యతను బట్టి ఒకడు ప్రభావితము చేయబడును.[10] ప్రభువు నామమును కీర్తించుట 9:2; 18:49; 61:8; 66:4; 69:30), ప్రభువు యొక్క ప్రేమాకనికరము కొరకు (89:1), ప్రభువు శక్తిని బట్టి (21:13), లేక మన రక్షణ దుర్గమునకై కీర్తించుటయగును (95:1). "కీర్తన" మన దేవునికి

స్తుతి చెల్లించు పాటగా వివరించబడెను (40:3). పాటలు పాడుట మరియు వాద్యములు ఉపయోగించుట కూడ ప్రస్తావించబడిన చోట కూడ, ఆ కీర్తనలలో ప్రభువును కీర్తించు ప్రాధాన్యత అట్టి విధముగానే చూడబడును.[11]

---

సూచనలు

[1]Adam Clarke, *The Holy Bible Containing the Old and New Testaments: A Commentary with Critical Notes* (Nashville: Abingdon, n.d.), 2:690. [2]M. C. Kurfees, ed., *Questions Answered by Lipscomb and Sewell* (Nashville: McQuiddy Publishing Co., 1921), 340-41; Guy N. Woods, *Questions and Answers* (Henderson, Tenn.: Freed-Hardeman College, 1976), 26-30. [3]యెషయా 5:1; 16:10; 23:15, 16; 24:14; 26:19; 27:2; 30:29; 35:6, 10; 38:20; 42:10; 48:20; 51:11; 52:8; 54:1; 65:14. [4]యెషయా 14:7; 35:2; 42:11; 44:23; 49:13; 52:9; 55:12. [5]కీర్తనలు 5:11; 7:17; 9:2, 11; 13:6; 18:49; 21:13; 27:6; 30:4; 40:3; 42:8; 47:6, 7; 59:16, 17; 61:8; 63:7; 68:4; 69:30; 75:9; 95:2; 96:1, 2; 100:1, 2; 101:1; 104:33; 105:2, 43 చూడు. గణాంకములు Richard E. Wolfe, *Songs, Cymbals, and Tambourines* నుండి తీసుకొన్నవైయున్నవి (Nashville: 21st Century Christian; 1998), 74. [6]ఉదాహరణకు చూడు, కీర్తనలు 40:3; 63:5; 71:8; 89:1; 109:30; 145:21. (Ibid.) [7]Wolfe పేర్కొనెను, ఉదాహరణకు కీర్తనలు 33:2; 45:8; 57:7, 8; 68:25; 71:22; 81:2, 3; 92:2, 3; 98:5; 108:[2]; 144:9; 147:7; 149:3; 150:1–6. (Ibid, 75–80.) [8]కుమ్మరాన్, పండితులచే మూగ తెగ యొక్క నివాస ప్రాంతముగా పరిగణించబడెను, ఎస్సేనీయులు కావచ్చును. 1947 సంవత్సరములో మృత సముద్రపు చుట్టలు కనుగొనిన గుహలకు దగ్గర ప్రాంతమైయున్నది. [9]Wolfe, 73. [10]కీర్తనలు 9:11; 13:6; 27:6; 30:4; 40:3; 47:6, 7; 57:9, 16, 17; 68:4, 32; 75:9; 95:1; 96:1, 2; 100:1 చూడు.

[11]కీర్తనలు 33:2, 3; 47:5, 6; 57:8, 9; 71:22; 81:1–4; 87:7; 92:1–3; 98:1–5; 108:1–3; 137:2, 3; 144:9; 147:7; 149:3; 150:1–5.

---

## కీర్తనలలో "పాటలు" మరియు "పాటలు పాడుట"

NASB కీర్తనల గ్రంథమునందు "పాడుట" మరియు "పాటలు పాడుట" అను పదములు సుమారు 90సార్లు ఉపయోగించబడెను, దీనితో పాటుగా "పాట" మరియు "పాటలు" 52 సార్లు ఉపయోగించబడెను (వాక్యమునకు పైన పేర్కొన్న చిన్న మాటతో కలిపి). ఇవి ఈ క్రింద పేర్కొన్న వాటితో కలిపి ప్రస్తావించబడెను:

- ఆనందము (5:11; 81:1; 84:2; 90:14; 92:4; 95:1; 98:4, 8; 100:2; 107:22; 132:9, 16; 149:5).
- యెహోవాను, ఆయన నామమును కీర్తించెదను (9:2, 11; 40:3; 47:6, 7; 61:8; 67:4; 68:4, 32; 69:30; 75:9; 92:1; 98:4–6; 104:33; 105:2; 108:1, 3; 135:3; 138:1; 146:2; 147:1; 149:3).
- దేవుడిచ్చిన బ్లెస్సింగ్స్ (13:6; 18:46–50; 20:4, 5; 27:5, 6; 30:11, 12; 63:7; 96:2, 3; 138:5).
- యెహోవా యొక్క లక్షణములు (21:13; 59:16, 17; 89:1; 101:1).
- కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట (28:7; 30:4; 7:17; 147:7).
- వాద్య సహకారము (33:1–3; 57:7–9; 71:22, 23; 81:2; 87:7; 92:1–3; 108:1, 2; 144:9; 147:7; 149:3).

- విన్నపము నెరవేరుట (51:14).
- సృష్టి యొక్క దృశ్యమును ఉపయోగించి ఆనందించుట (65:13; 96:12).
- దేవుని కార్యము (66:2–4).
- క్రొత్త పాట పాడుట (33:3; 40:3; 96:1; 98:1; 144:9; 149:1).
- దేవుని వాక్యమును పాడుట (119:172).
- అన్యదేశపు భూభాగములో అణగద్రొక్క బడుచున్నప్పుడు పాడుటకు ఇబ్బందులు (137:3, 4).

## ప్రవక్తల గ్రంథములలో సంగీతము

ప్రవక్తలు పాడుటను మరియు/లేదా విభిన్నమైన రీతులలో అనేక చిన్న చిన్న వాద్యములను ప్రస్తావించిరి. క్రింద కొన్ని ఉదాహరణలు పేర్కొనబడెను:

- వినోదము కొరకు వాద్యములు ఉపయోగించబడెను (యెషయా 5:12; 23:16; 24:8).
- పాడుటలో దేవునికి కీర్తి మరియు మహిమ చెల్లించబడెను (యెషయా 12:2, 5; 24:16; 30:39; 42:10, 11; యిర్మీయా 20:13; 31:7; జెకర్యా 2:10).
- పునరుద్ధరణను గూర్చిన పాటను యూదా పాడెను (యెషయా 26:1).
- ఇశ్రాయేలు అష్షూరు సామ్రాజ్యపతనమునందు ఆనందముతో పాడును (యెషయా 30:29–31) మరియు యెహోవా సేవకుడు వచ్చునప్పుడు క్రొత్త కీర్తన పాడును (యెషయా 42:1–11).
- హిజ్కియా తన యొక్క దినములు పొడిగించబడినప్పుడు, హిజ్కియా వాద్యములతో పాటపాడెను (యెషయా 38:20).
- దేవుడు ఇశ్రాయేలు యొక్క శేషమునకు ఆశీర్వాదములు వాగ్దానము చేసిన దానిని బట్టి ఇశ్రాయేలు సంతోషముగా పాడవలెను (యిర్మీయా 31:7).
- యెహెజ్కేలు యొక్క దేవాలయపు దర్శనములో గాయకులు కనిపింతురు (యెహెజ్కేలు 40:44).
- రాజైన నెబుకద్నెజరుచే ఏర్పాటు చేయబడిన విగ్రహారాధన యందు అనేక వాద్యములు వాయించబడెను (దానియేలు 3:5–15).
- ఇశ్రాయేలు బాల్యమున ఉండినట్లుగా ఇశ్రాయేలు పాడునని హోషేయ చెప్పెను (హోషేయ 2:15).
- ఇశ్రాయేలు యొక్క పాటలచే దేవుడు నిరుత్సాహపడెను. ఎందుచేతననగా ప్రజలు చెడ్డవారుగా నుండిరి మరియు ఇతరులపట్ల బాధ్యత లేకుండవుండిరి (ఆమోసు 5:23; 6:5).

ఓవెన్ డి. ఆల్‌బ్రిచ్